# హైదరాబాద్ -శ్రీశైలం రాకపోకలు ప్రారంభం



**నాగర్ కర్నూల్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తుఫాన్ ప్రభావానికి శ్రీశైలం - జాతీయ రహదారి 765 భారీ వరదకు గురువారం డిండి అలుగు వద్ద రెండవ వంతెన రోడ్డు తో పాటు రెండవ వంతెన కూలిపోయిన విషయం విధితమే. కాగా శుక్రవారం నుంచి శనివారం వరకు ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ ఆర్ అండ్ బి ఆర్వో కృష్ణ ప్రసాద్ సి ఈ, ఎస్ ఈ ధర్మారెడ్డి ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత పవన్ కుమార్ రెడ్డి అధికారుల సమక్షంలో రోడ్డు పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తూ. వాహనదారులకు హాజీపూర్ చౌరస్తా నుండి వంగూరు మండలం కొండారెడ్డిపల్లి, చింతపల్లి గ్రామాల మీదుగా వాహనాలను తరలించారు. శనివారంమళ్లీ ఆర్ ఓ సి ఈ కృష్ణ ప్రసాద్ ఉన్నత అధికారులతో లతీపూర్ కూలిన వంతెన వద్ద పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ శ్రీశైలం పై రాకపోకలు ఆదివారం ఉదయం పదిన్నర గంటల నుంచి పునరుద్ధరించడం జరుగుతుందని ఆర్వో కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.




ఆదివారం 2 నవంబర్ 2025 | పేజీలు : 10

# గవాయి పై దాడి దేశ ప్రజాస్వామ్యంపై దాడి.. మందకృష్ణ మాదిగ







- సీజేపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి
- నవంబర్ 17 న' ఛలో ఢిల్లీ "
- దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన.. భారీ ర్యాలీ!

**చిన్నంబావి మండలం, నవంబర్ 1(ప్రజాజ్యోతి)** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ రామకృష్ణ గవాయి పై జరిగిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మాదిగల ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొనడానికి చిన్నంబావి మండలం నుంచి పెద్దఎత్తున మాదిగ సంఘాల నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.బెక్కెం పెద్ద బిల్కు గ్రామం నుండి బయలుదేరిన ఈ బృందానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ అధ్యక్షత వహించారు. గ్రామ అధ్యక్షుడు నేరడి సహదేవుడు ఆధ్వర్యంలో గ్రామ మాజీ అధ్యక్షులు నేరడి శ్యాము, రాంబాబు నేరడి, రాముడు తదితరులు పాల్గొన్నారు.
దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ "సుప్రీంకోర్టు సీజేఐ బి.ఆర్. గవాయి గారు న్యాయవ్యవస్థ గౌరవం కాపాడే వ్యక్తి. ఆయనపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై దాడి. ఈ దాడిని మాదిగ సమాజం తీవ్రంగా ఖండిస్తోంది," అని తెలిపారు.పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, సామాజిక న్యాయం దార్శనికుడు, ఉద్యమాల సూర్యుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు "చలో హైదరాబాద్ ఆత్మగౌరవ సభ"కు ఈ బృందం బయలుదేరింది.ఇందిరా పార్క్ నుండి బషీర్‌బాగ్ వరకు నిర్వహించిన ఆత్మగౌరవ ర్యాలీలో చిన్నంబావి మండలం నుంచి చేరిన మాదిగ సైన్యం నినాదాలతో మారుమోగింది.
"న్యాయానికి గౌరవం గవాయి గారికి మద్దతు!", "మాదిగల ఏకతే శక్తి!" అంటూ ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు:ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు బహిరంగ కార్యక్రమాలు,సభలు జిల్లాలో నిషేధం.



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్01:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని నవంబర్ 30వ తేది వరకు పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.



# వ్యవసాయ అభివృద్ధికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

2లో

# ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు :



**(ప్రజా జ్యోతి) నవంబర్/1/2025** కృష్ణ మండల కేంద్రంలోని స్థానిక క్షీరలింగేశ్వర మఠంలో మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా పూజ నిర్వహించి కేక్ కట్ చేసిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , పల్లె సురేష్ , సంతోష్ పాటిల్.మండల యువజన కాంగ్రెస్ సభ్యులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి జన్మదినం సందర్భంగా ఒకరినొకరు కేక్ తినపెట్టి కొన్ని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు మంత్రి శ్రీహరికి విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఇట్టి కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మండలంలోని హిందూపూర్ మరియు కుసుమూర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగినది.

## సెంట్రింగ్ యూనిట్ శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న 54 మందికి సర్టిఫికేట్ లను అందజేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా కేంద్రంలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రింగ్ యూనిట్ శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న 54 మందికి జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాక్ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు జరిగిన ఈ శిక్షణ గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనిట్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి అవసరాన్ని బట్టి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నర్సింహులు, సెర్ప్ అధికారులు మరియు శిక్షణ పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన టీయుడబ్ల్యూజే నాయకులు



నాగర్ కర్నూల్ : నవంబర్ 01 ప్రజా జ్యోతి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి ఇటీవల మృతి చెందగా టి యు డబ్ల్యూ జే (హెచ్ 143) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శనివారం హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో హరీష్ రావును పరామర్శించి హరీష్ రావు తండ్రి చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో టీయుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర సలహాదారులు,మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొని హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాబు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.



కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి. నర్లాపూర్ గ్రామానికి చెందిన బాబు పాము కాటుకు గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.నేడు బాబును పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారితో పాటు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పుడమి ఫౌండేషన్

### పుడమి ఫౌండేషన్ తన శక్తి మేరకు మానవ సేవలో ఉంటుంది:వెంకటపతి రాజు





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ కచ్వార్ టోల్ గేట్ సమీపంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని వ్యక్తి మార్చిన బట్టల తో రోడ్డు పై అటు ఇటు తిరుగుతూ దారి కింది తింటూ చెట్ల కింద టోల్గేట్ పరిసర ప్రాంతాలలో తలదాచుకుంటూ కనిపించిన వ్యక్తిని గుర్తించిన పుడమి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటపతి రాజు మానవతా దృక్పథంతో ఫౌండేషన్ సభ్యులు మిత్రుల సహాయంతో ఆ వ్యక్తికి సరైన బట్టలు లేకపోవడంతో పాటు జుట్టు పెరిగిపోవడంతో మతిస్థిమితం లేని వ్యక్తిని శుభ్రపరచాలన్న ఉద్దేశంతో ఆ వ్యక్తిని శుభ్రపరచి కొత్త బట్టలు తొలగించడం జరిగింది. ఈ వ్యక్తిని హైదరాబాదులోని ఆశ్రమాలలో చేర్పిద్దామని ప్రయత్నం చేసినప్పటికీ వారిని సంప్రదించగా ఆశ్రమాలన్నీ ఎక్కువ సంఖ్యలో ఇలాంటి వారు ఉన్నారని తెలిపారని తప్పకుండా ఏదో ఒక అనాధ ఆశ్రయములో చేర్పించే ప్రయత్నం పుడమి ఫౌండేషన్ చేస్తుందని పుడమి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటపతి రాజు తెలిపారు. పుడమి ఫౌండేషన్ తన శక్తి మేరకు మానవ సేవలో ఉంటుందని తెలియజేశారు. ఇలాంటి వారి పట్ల ఉదార భావంతో వ్యవహరించి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పుడమి ఫౌండేషన్ చెర్మన్ జె.వెంకటపతి రాజు,సభ్యులు యం.వెంకటేష్ బాబు, కె.సురేష్, కె.లక్ష్మణ్, జె.నాగరాజు, జె.రమేష్ , జె.తరుణ్ కె. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచర్ డైరీ రాయాలి

### తరగతి గదిలో పాఠ్యప్రణాళికను విధిగా అమలు చేయాలి ..డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ : నవంబర్ 01 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సమర్థవంతమైన పాఠ్య ప్రణాళికను అమలు చేయడంతో పాటు టీచర్ డైరీని తప్పనిసరిగా రాయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటి ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో టీచర్ డైరీ,పాఠ్య ప్రణాళిక అమలు సరిగా లేదని గమనించిన డీఈఓ ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు.తరగతి గదిలో పాఠ్య ప్రణాళికను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే అమలు చేస్తున్నట్లు గుర్తించి విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం ఉపాధ్యాయులు టీచర్ డైరీని క్రమంగా రాయాలన్నారు.తరగతి గది బోధన పద్ధతులు, విద్యార్థుల పురోగతిని ప్రతిరోజూ నమోదు చేసి సమీక్షించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధనలు కొనసాగించాలని ఆదేశించారు.ఏ ఒక్క విద్యార్థి పదవ తరగతిలో అనుతీర్ణత చెందితే, దానికి సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడే బాధ్యత వహించాలి హెచ్చరించారు. డిఇఓ వెంట జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ ఉన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్01:**నారాయణపేట జిల్లాలో వ్యవసాయ అనుబంధాల రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు పై వ్యవసాయ, పశుసంవర్ధక,పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతలను పెంచేలా అన్ని పారామిటర్స్ కూడిన డాక్యుమెంటేషన్ కు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆ పథకం అమలు కోసం మన జిల్లాకు కేంద్రం నుంచి ఓ ప్రత్యేక ( ఐ ఏ ఎస్)అధికారి వస్తున్నారని, అందరూ తమ తమ శాఖల పూర్తి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ గౌరవం కై ఎమ్మార్పీఎస్ పోరాటం



చిన్నంబావి, మండలం నవంబర్ 1: (ప్రజా జ్యోతి) ఆది జాంబవుడి వారసుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ, ఉద్యమాల సూర్యుడు, ఏబీసీడి వర్గీకరణ సాధించిన ధీరుడు, సామాజిక ఉద్యమాల దార్శనికుడు, అవిశ్రాంత పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నేటితరం అభినవ అంబేద్కర్, ఆరోగ్యశ్రీ పథకం సాధనలో కీలక పాత్ర పోషించిన సామాజిక నేత, పద్మభూషణ్ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన బూటు దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు తగరం గోపాల్ నేతృత్వంలో కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తి అయినా భూషణ రామకృష్ణ (బి.ఆర్. గవాయి) పై జరిగిన పాశవిక దాడి న్యాయ వ్యవస్థను అవమానపరిచే చర్య" అని పేర్కొన్నారు.చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇంద్ర పార్క్ నుండి బషీర్బాగ్ వరకు నిర్వహించే ర్యాలీలో పాల్గొని ఆత్మగౌరవ సభలో తమ నిరసన తెలియజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ నిరసన ర్యాలీలో పాల్గొనే దండోరా సైన్యం సభ్యులు: తగరం బోరింగ్ గోపాలకృష్ణ (దండోరా అధ్యక్షులు), తగరం ఆటో కురుమయ్య, తగరం మైబుసి, తగరం వకీల్ బాలకిష్టయ్య, గ్రామ దండోరా మాజీ అధ్యక్షులు తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, వడ్డేమాన్ శాలయ్య, తగరం ఉగ్ర నరసింహ, వడ్డేమాన్ వెంకటేష్, వడ్డేమాన్ విష్ణు వర్మ, కత్తి జానీ, వడ్డేమాన్ సురేష్, తగరం నాని, తగరం మనోజ్ తదితరులు పాల్గొననున్నారు."సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవం మన దేశ గౌరవం. న్యాయస్థానం పై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు" అని తగరం గోపాల్ తెలిపారు. ఆయన పిలుపు మేరకు దండోరా సైన్యం నిరసన ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం



నాగర్ కర్నూల్ : నవంబర్ 01 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మాల స్వీకరణ చేస్తున్న ప్రతి స్వామికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుంచి జనవరి మాసం వరకు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కమిటీ ఎన్నో ఏళ్లుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని,అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని, మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం చేయలేనప్పుడు హాస్టల్ వార్డెన్స్ మీ జాబ్స్‌కి రిజైన్ చేయండి

**-విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హాస్టల్ వార్డెన్స్**
**-హాస్టల్ వార్డెన్స్ పైపై అధికారులు చర్యల విషయంపై నిర్లక్ష్యం చేయడమే దీనికి కారణం?**
**-విద్యార్థుల ప్రాణాల మీదకు వచ్చిన తర్వాత హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు కరెక్ట్ అధికారులు?**
**-అధికారుల నిర్లక్ష్యమే విద్యార్థుల ప్రాణాల మీదకు వచ్చింది**
**-సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 01:జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం 31వ తేదీన రాత్రి 8 లేదా 9 గంటల సమయంలో ధర్మవరం హాస్టల్ లో ఫుడ్ పాయిజనింగ్ ద్వారా అస్వస్థత గురైన విద్యార్థులను సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పరామర్శించారు. గద్వాల జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..హాస్టల్ వార్డెన్ లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆసక్తి



లేకుంటే జాబ్ కి రిజైన్ చేసి వెళ్ళిపోవాలలి.అంతే కానీ విద్యార్థుల ప్రాణాలు మీదకు తేవద్దు, విద్యార్థులకు న్యాయం చేయలేనప్పుడు విద్యార్థులకు సరైన ఫుడ్ పెట్టలేనప్పుడు మీరు ఎందుకు. విద్యార్థుల పొట్ట కొట్టి అక్రమంగా సంపా దించుకుంటున్నారు వార్డెన్ లకు తొత్తుగా అధికారులు ఉండి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పిల్లల ప్రాణాల మీదకు వచ్చిన తర్వాతనే అధికారులు కండ్లు తెరవడం ఎంతవరకు కరెక్ట్?అధికారులైన నాయకులైన ఏదైనా సంఘటన జరగకుం డానే ముందుగా చూసుకోవాలి అంతేకానీ సంఘటన జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం ఏమి లాభం అని మండి పడ్డారు. గవర్నమెంట్ నుండి వస్తున్నటు వంటి మెనూ ని ఎలా పడితే అలా శుభ్రత లేకుండా వండేసి పిల్లలకు వేయడంతో ఫుడ్ పాయిజన్ ద్వారా పిల్లలు అస్వస్థతకు గురైనారు. హాస్టల్ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని ఇప్పటికైనా వారికి నాణ్యమైన భోజన వసతులు కల్పించాలని విద్య, ఆహారం విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఈ జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

# అరుణాచల గిరిప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక బస్సు

## -డిపో మేనేజర్ యాదయ్య

నాగర్ కర్నూల్ : 01 నవంబర్ ప్రజా జ్యోతి కార్తీక శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ డిపో నుండి"అరుణాచలగిరి ప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య శనివారం ఓ ప్రకటనలోతెలిపారు.ఈ బస్సు 03వ, తేది సోమవారం రోజున సాయంత్రం 8.00 గంటలకు నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరి కాణిపాకం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరము



04వ, తేది మంగళ వారం రాత్రివరకు అరుణాచలం చేరుకుంటుందని,5వ,తేది బుధవారం కార్తీక శుక్ల పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదక్షిణ అనంతరము సా :5:00 గంటలకు అరుణాచలంలో బయలుదేరి 06 వ, తేది ఉదయం నాగర్ కర్నూల్ కు చేరుకుంటుందని డపో మేనేజర్ తెలిపారు. ఇట్టి బస్సుకు చార్జిలు పెద్దలకు 3,600-పిల్లలకు2,400 నిర్ణయించడం జరిగిందని, అడ్వాన్స్ బుకింగ్ కు 9490411590- 9490411591, 7382827527, 7382824584 9959226288 నంబర్లకు సంప్రదించలన్నారు.

# విద్యార్థుల్లో మత్తు పదార్థాల వాడకంపై అవగాహన

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించిన పోలీసులు

మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) విద్యార్థుల్లో ధూమపానం, మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూ టౌన్ ప్రాంతంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెండవ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.డి. ఎజాజుద్దీన్ మాట్లాడుతూ "యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు.

ఇటీవల మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో కొందరు జూనియర్ కళాశాల విద్యార్థులు బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేస్తున్నట్లు గుర్తించి, వారిని తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామని చెప్పారు.తదనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమై, ధూమపానం, మద్యం, గంజా వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులను హెచ్చరించారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా అమలు చేయాలని, కళాశాల సమయాల్లో బయట తిరగకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని సూచించారు.

ఇకపై బహిరంగ ప్రదేశాల్లో చెడు సహవాసాలకు పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎజాజుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మంచి ప్రవర్తన, సామాజిక బాధ్యత, ఆరోగ్యకర జీవన విధానం పై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

## ఈ నెల 10న ప్రధాన మంత్రి అప్రెంటిసుషిప్ మేళా

మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఉద్యోగ మరియు శిక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి అప్రెంటీస్‌షిప్ మేళా ను జాతీయ అప్రెంటిస్‌షిప్ ప్రోత్సాహక పథకం కింద, అప్రెంటీస్‌షిప్ చట్టం %-% 1961 ప్రకారం, 10-11-2025 న నిర్వహించ బడుచున్నది.ఈ మేళాలో సుమారు 20 పరిశ్రమలు మరియు సంస్థలు పాల్గొనను న్నాయి. అప్రెంటిస్‌షిప్ చట్టం కింద నమోదు చేయబడిన అన్ని సంస్థలు తమ వద్ద ఖాళీగా ఉన్న శిక్షణ అవకాశాలను అందుబాటులో ఉంచను న్నాయి. అర్హత: ఐటీఐ మరియు ఇతర కోర్సులు ఉత్తీర్ణులైన అభ్యర్థులు పాల్గొనవచ్చు. కనీస వయస్సు 14 సంవత్సరాలు ఉండాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని బి. శాంతయ్య, డిస్ట్రిక్ట కన్వీనర్/ ప్రిన్సిపాల్ , ప్రభుత్వ ఐ టీ ఐ మహబూబ్ నగర్ వారు పేర్కొన్నారు.

# నాటు వేయడానికి కర్నటగా మారిన రోడ్డు



కొల్లాపూర్ నవంబర్ 1 ప్రజా జ్యోతి.మొల చింతలపల్లి గ్రామం మరియు ఎర్రగట్టు బొల్లారం మధ్యలో ఉన్న రోడ్డు చేలకలో వరి నాటు వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉంది. రోడ్డు పరిస్థితి దరిద్రంగా ఉన్నది, రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది రోడ్డుపై వెళుతుంటే ప్రమాదాలకు గురవుతున్నారు.రోడ్డు భవనాల శాఖ మంత్రి ఇట్టి విషయం పైన స్పందించి ఆర్ఎంబి అధికారులకు ఆదేశాలు జారీ చేసి. రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టాలని మొలచింతలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్న ఇంతవరకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చలేదని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వృద్ధులకు 4.000 పెన్షన్ ఇస్తానన్న మాట వాస్తవ కాదా! అదేవిధంగా 18 సంవత్సరాల నిండిన ఆడబిడ్డలకు 2.500 రూపాయలు ఇస్తానన్న మాట వాస్తవ కాదా. మరియు నిరుద్యోగ భృతి కింద ప్రతి ఆడబిడ్డకు 4.000 రూపీస్ ఇస్తామన్నా కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు గుండు సున్నా. తప్ప ఇంతవరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 500సిలిండర్.చదువుకునే విద్యార్థులకు ఐదు లక్షలు. విద్యా భరోసా కార్డు. ఇస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ. ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ కట్టిస్తామన్నారు కానీ ఇంతవరకు ఎక్కడ పనులు మొదలు పెట్టలేదని రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు.రుణమాఫీ. రైతుబంధు.రైతుకుబోనస్. ఇందిరమ్మ ఇండ్లు అన్నింటిలో మోసాలే. ఒకటి సరిగా ప్రజలకు అందించడం లేదని మాట్లాడారు. ప్రజా పాలన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే తప్ప నిజమైన బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు గ్రామ మాజీ వార్డ్ మెంబర్ చౌదయ్య. పెద్దిరి శంకర్. ఉన్నారు.

## పూర్వ విద్యార్థి టీ.లక్ష్మణ్ గౌడ్,ఎక్స్.సీఐ.విద్యార్థులకు ఐడెంటి కార్డులు పంపిణీ.



కొల్లాపూర్ నవంబర్ 1 ప్రజా జ్యోతి. సింగోటం గ్రామ వాసి లక్ష్మీ గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి, మరియు పాఠశాల పూర్వ విద్యార్థి అయినటువంటి లక్ష్మణ్ గౌడ్ ఎక్స్ సి.ఐ సింగోటం గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు వారి స్వంత ఖర్చులతో ప్రతీ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు. తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తారు. 2024-25 లో స్టేట్ ర్యాంకులలో సాధించిన విద్యార్థులకు డి. మోహన్,య్. మణిరత్నం, రాఘవేందర్ ముగ్గురు విద్యార్థులకు 5000/-, 3000/-, 2000/- చొప్పున విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులందరికి ఐడెంటి కార్డులు కూడా ఇచ్చారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్ట పడి చదివితే విజయం వస్తుంది అని విద్యార్థులకు తెలియజేసారు. స్కూల్ యాజమాన్యం ఆయనకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమం లో.మండల.ఎం.ఈ.ఓ. ఇమ్మానుయేల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ గౌడ్. మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ లో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన బిఎస్పీ నాయకులు



అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) నవంబర్ 01: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం ఎర్రవల్లి మండలం ధర్మవరం బీసీ వసతి గృహం విద్యార్థులు, ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంతో గద్వాల్ జిల్లా కేంద్రంలో జి జిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, ఉపాధ్యక్షుడు మణి కుమార్,జిల్లా ఈసీ మెంబెర్ నగేష్,గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు బందారి రాజు, ఉపాధ్యక్షుడు ఆకేపోగు వెంకట్,కార్యదర్శి దేవన్న, గద్వాల టౌన్ అధ్యక్షులు దేవేందర్,ఎర్రవల్లి మండల అధ్యక్షులు రాముడు,శివన్న ఇతరులు పాల్గొన్నారు.

## రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు వ్యవసాయ విస్తరణాధికారి గణేష్...



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 1 : వెల్దండ మండలం పెద్దాపూర్ శివారు లోని రైతులు మొక్కజొన్న పంటను సరైన తేమ శాతం ( 14%) వచ్చేవరకు ఆరబెట్టుకొని మొక్కజొన్నను ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏఎంసీ (Amc) మార్కెట్ యార్డ్ కల్వకుర్తి కి తీసుకొని వెళ్లి పంటను ప్రభుత్వానికి అమ్ముకోవాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ సూచించారు. దీని ద్వారా రైతుకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కి 2400/- అందుతుంది. కావున రైతులందరూ దళారుల చేతిలో మోసపోకుండా తమ యొక్క పంటలను ప్రభుత్వ మార్కెట్ యార్డ్ కు తరలించి మద్దతు ధర పొందవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

## -పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు

## - డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ



మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదని డిసిసి కార్యదర్శి సిరాజ్ ఖాద్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం మాజీ పర్సన్ ఇన్చార్జ్ గంజి ఆంజనేయులు చెప్పడం సరికాదని అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంజి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేను విమర్శిస్తూ మాట్లాడడం సబబు కాదన్నారు. ఒకవేళ మీకు ఏమైనా బాధ కలిగితే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేతో మాట్లాడాలి కాని ఇలా బహిరంగా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున రెండు పర్యాయాలు కౌన్సిలర్గా గెలిచిన మీరు సొంత ఆస్తులను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ లో చేరినప్పుడూ మీకు పార్టీ గుర్తుకు రాలేదా అని అన్నారు. కష్టకాలంలో పార్టీ ఉన్నప్పుడూ మీరు విడిచిపెట్టి పోయారని అన్నారు. ఏ నాయకుడైనా, కార్యకర్త అయినా పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మైత్రి యాదయ్య, రామకృష్ణ, తిరుమల వెంకటేష్, నాచ శ్రీనివాస్, రాచాల మురళి, సి జే బెనహార్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెల పొడవునా 30 పోలీస్ యాక్ట్ అమలు



మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలో శాంతి భద్రతలను పరి రక్షించేందుకు నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్%-%1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించాలన్నా ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఈ తరహా కార్యక్రమాలు చేపడితే, వాటిని చట్టవ్యతిరేక చర్యలుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులను ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కోటకొండలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజా జ్యోతి) నారాయణపేట మండలం ధన్వాడ మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ధన్వాడ మండల కేంద్రంలో కిష్టాపూర్, హనుమాన్ పల్లి ,మంది పల్లి, గో టూర్, చర్లపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, అనంతరం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ధన్వాడ మాజీ సింగల్ విండో చైర్మన్,నిరంజన్ చిట్టె మాధవరెడ్డి,రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, లక్ష్మయ్య గౌడ్, రామచంద్రయ్య, రాగ్యా నాయక్, కిసాన్ సెల్ మండల నాయకులు, సుధాకర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బాలయ్య , కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మీ, కే కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు పాల్గొన్నారు

## మహిళలు, బాలికల భద్రత - ప్రజా భద్రత పోలీసు బాధ్యత : ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అక్టోబర్ నెలలో మహిళలు, బాలికల భద్రత కోసం ఏ హెచ్ టి యు మరియు షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, నిఘా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ డి. జానకి తెలిపారు.ఏ హెచ్ టి యు విభాగం ఆధ్వర్యంలో 22 అవగాహన కార్యక్రమాలు, 30 హాట్‌స్పాట్ సందర్శనలు నిర్వహించగా, కురుమూర్తి జాతరలో తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కుటుంబాలకు సురక్షితంగా అప్పగించారు. మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికత్వంపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.షీ టీమ్స్ విభాగం 28 పిర్యాదులు, 21 రెడ్ హ్యాండెడ్ కేసులు, 5 ఎఫ్ఐఆర్‌లు, 16 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. విద్యాసంస్థల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, సోషల్ మీడియా వినియోగం, సెల్ఫ్ డిఫెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్పీ డి. జానకి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ "మహిళలు, బాలికల భద్రత తెలంగాణ పోలీసుల ప్రథమ కర్తవ్యం. ఎలాంటి వేధింపులకైనా గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్ (8712659365)కు సమాచార మివ్వాలి. వివరాలు గోప్యంగా ఉంచబడతాయి" అన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేత



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజా జ్యోతి)** మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి నారాయణపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి , నారాయణపేటమ్మ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు, వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ,కోటకొండ బండకొండ చిన్న జట్రం సింగారం, జిలాల్పూర్ , గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేశారు, కార్యక్రమంలో హౌసింగ్ హరికృష్ణ, ఎంపీడీవో సుదర్శన్, స్వాతి, కొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు, చాణిక్య రెడ్డి, శ్రీను, రమేష్, శ్రీనివాస్, శివ, కోటకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న,విద్యుత్ వినియోగదారుల దినోత్సవం



**నాగర్ కర్నూల్ : నవంబర్ 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ఇంజనీర్ కార్యాలయంలో ఈ నెల 3న,విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు శనివారం ఒ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వినియోగదారుల సమస్యలు, సూచనలు స్వీకరించి విద్యుత్ శాఖ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు పాల్గొని తమ సూచనలు ఇవ్వాలని ఇంజనీర్ విజ్ఞప్తి చెసారు.కార్యక్రమానికి విద్యుత్ విభాగ అధికారులు హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

## పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 01 (ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర




పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ గారు అన్నారు.

అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, లు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్ లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్, రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్, స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

## 85 యూనిట్ల రక్తదానం

**మహబూబ్ నగర్ నవంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జడ్చర్ల రూరల్ సర్కిల్ పరిధిలోని మూడు మండలాల ప్రజలు, యువకులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మొత్తం 85 యూనిట్ల రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. పోలీస్ శాఖ ప్రజలకు భద్రత కల్పించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉండాలి. ఈ రోజు ఇంతమంది స్వచ్ఛందంగా పాల్గొనడం ఎంతో హర్షణీయం," అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్సై శివానందం గౌడ్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, మిడ్జిల్ ఎస్ఐ శివ నాగేశ్వర్ తో పాటు రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజన్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ [ విసిపిసి] ఏర్పాటు

**నారాయణపేట విజయవర్గం ప్రతినిధి నవంబర్ 01( ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం తిరుమాపూర్ గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సమక్షం లో గ్రామ కార్యదర్శి నారాయణ గారు గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ(విసిపిసి) ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాలని, కమిటీ కీలకం గా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి బాల్య వివాహలు జరగొద్దని వాటికి గల శిక్షలు గూర్చి వివరించారు.ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లు తెలిసిన పిల్లలను పనిలో పెట్టుకున్న వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి,డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య



వివాహ,బాల్య కార్మిక రహిత గ్రామం గా నిలపాలని కోరారు. సంస్థ జిల్లా లో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్ట్ అధికారి(ఉపాధి హామీ)మొగలయ్య గారు , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు గారు పాల్గొని కమిటీ కార్యకలాపాలు తెలిపారు. అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ గ్రామంలో పారిశుధ్య పనులు

**చిన్నంబావి నవంబర్ 01 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలం పరిధిలోని కొప్పు నూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో శనివారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో గ్రామంలోని ప్రధాన వీధులు, మురికివాడలు, సైడ్ కాలువలను శుభ్రపరిచారు. మురికినీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి శానిటేషన్ పనులు చేపట్టారు. గ్రామంలో దోమల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కార్యదర్శి తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయ తీ ట్రాక్టర్లలో నిర్దేశించిన ప్రదేశాల్లో వేయాలని ఆయన సూచించారు.